ప్రజాజ్యోతి
గురువారం 07 మే 2026
10 పేజీలు



# కరీంనగర్
## రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# మోదీ సభకు భారీ జన సమీకరణ

వెయ్యి కార్లు – 250 బస్సులలో తరలి వెళ్ళనున్న బిజెపి శ్రేణులు

భారీ జన సమీకరణపై బండి సంజయ్ ఫోకస్

04



నల్ల మట్టి టిప్పర్ల బీభత్సం..

## ప్రజల ప్రాణాలకు ముప్పు



08

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా

## మెగా జాబ్ మేళా

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,
శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం

టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ
ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు

మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు – 4 వేల ఉద్యోగ అవకాశాలు

పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ
పొందిన 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు

డీఈఈటీ ద్వారా యువతకు
ఉద్యోగ అనుసంధానం – నమోదు కావాలని సూచన



09

యువత నైపుణ్యంతో తెలంగాణ

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం

యువత ఆధునిక సాంకేతిక నైపుణ్యం కోసం టాస్క్ కేంద్రం ఏర్పాటు

డేటా సైన్స్, ఏఐ, మల్టీమీడియా రంగాల్లో శిక్షణ లభ్యం

మహిళల ఆర్థిక సాధికారతకు కుట్టు శిక్షణ కేంద్రాలు, గార్మెంట్స్ యూనిట్

మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో..

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని, మే 06 (ప్రజా జ్యోతి):**

యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




02

# యువత నైపుణ్యంతో తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం





- - యువత ఆధునిక సాంకేతిక నైపుణ్యం కోసం టాస్క్ కేంద్రం ఏర్పాటు
- - డేటా సైన్స్, ఏఐ, మల్టీమీడియా రంగాల్లో శిక్షణ లభ్యం
- - మహిళల ఆర్థిక సాధికారతకు కుట్టు శిక్షణ కేంద్రాలు, గార్మెంట్స్ యూనిట్
- - మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో.. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని, మే 06 (ప్రజా జ్యోతి):**

యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మల్టీమీడియా, ఆడియో విజువల్ రంగాల్లో శిక్షణ అందించబడుతుంద న్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా క్రటల్స్ డేటా సెంటర్ సంస్థ సహకారంతో యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు 230 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంథని వంటి ప్రాంతాలకు పరిశ్రమలను తీసుకురావడం సవాలుతో కూడుకున్నదని, ఇక్కడి యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనిని సాధించడానికి యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. మన విద్యార్థులకు మంచి అకడమిక్ పరిజ్ఞానం ఉన్నప్పటికీ పరిశ్రమలకు అవసరమైన కొన్ని నైపుణ్యాలలో లోపాలు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించామని తెలిపారు. మంథని లోని టాస్క్ కేంద్రం కూడా ఇదే విధంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతలో పెంపొందించి వారికి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుందని వివరించారు. టాస్క్‌లో నమోదు చేసుకుని పలు శిక్షణ కోర్సులు పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీల్లో మంచి వేతనాలతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇక్కడ మంచి కంపెనీలు శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జేఎన్టీయూ మంథనిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చిందని, ప్రతి విద్యార్థి భవిష్యత్తు తన బాధ్యతగా భావిస్తున్నానని, క్రమశిక్షణతో శిక్షణ పొందాలని సూచించారు. అలాగే మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందగలరని అన్నారు. గంగాపురిలో రూ.7.3 కోట్ల వ్యయంతో ప్లగ్ అండ్ ప్లే గార్మెంట్స్ యూనిట్‌కు ఈరోజు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత ఒకేసారి 400 మంది మహిళలకు శిక్షణ అందించవచ్చని, ఇది విజయవంతమైతే మరో యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**- కష్టాలు ఎదుర్కొంటేనే విజయాలు సాధ్యం**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువతి యువకులు కష్టపడే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని, కష్టాలను ఎదుర్కొన్నప్పుడే విజయాలు సాధ్యమవుతాయని గుర్తుంచుకోవాలని సూచించారు. మంథని పట్టణానికి అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన శిక్షణ కేంద్రాలను తీసుకురావడమే లక్ష్యంగా టాస్క్ అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అనేక ఉద్యోగాలు మార్పులకు లోనవుతున్నాయని, మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే యువత తప్పనిసరిగా ఏఐ వంటి ఆధునిక నైపుణ్యాలను అభ్యసిస్తూ కొత్త సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, టాస్క్ చైర్మన్ నితిన్ కుమార్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ డైరెక్టర్ రాజీవ్ త్రివేది, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ నియామకం

**కరీంనగర్ బ్యూరో, మే 6( ప్రజాజ్యోతి )**

రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు చైర్మన్లు, వైస్ చైర్మన్లను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని మున్నూరు కాపు కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించింది. ఈ నిర్ణయంతో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, మున్నూరు కాపు సామాజిక వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

**మూడు దశాబ్దాల రాజకీయ, సామాజిక అనుభవం**

మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ కుమారుడైన శ్రీరామ్ చక్రవర్తి, మూడు దశాబ్దాలకు పైగా రాజకీయ, సామాజిక రంగాల్లో అనుభవం కలిగిన నాయకుడు. ఆయన సేవలు పార్టీ నిర్మాణంలోనే కాకుండా, సామాజిక సేవలోనూ విశేషంగా నిలిచాయి.

**పలు కీలక పదవుల్లో సేవలు**

శ్రీరామ్ చక్రవర్తి గతంలో అనేక ముఖ్య పదవులను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా (2006-2009), ఏపీసీసీ జనరల్ సెక్రటరీగా, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా (2002-2007), హౌస్‌ఫెడ్ డైరెక్టర్‌గా (2001-2006) సేవలందించారు. అదనంగా, మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం చైర్మన్‌గా, మున్నూరు కాపు సంఘం గౌరవాధ్యక్షుడిగా, స్టేట్ ఏపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా కూడా పని చేశారు. టీపీసీసీ డిజిటల్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో 37 వేలకుపైగా సభ్యులను చేర్పించడం ద్వారా క్రియాశీల నాయకుడిగా గుర్తింపు పొందారు.

**విద్య, సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర**

బి ఈ, ఎల్ ఎల్ బి విద్యార్హతలు కలిగిన శ్రీరామ్ చక్రవర్తి, మున్నూరు కాపు విద్యార్థుల కోసం హాస్టల్ నిర్వహిస్తూ, సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన నాయకత్వంలో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని సామాజిక వర్గం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

**సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయానికి ప్రశంసలు**

బీసీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్‌కు సమర్థుడైన నాయకుడిని ఎంపిక చేయడం శుభపరిణామమని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఈ నియామకం ద్వారా సామాజిక న్యాయం మరింత బలపడుతుందని తెలిపారు.

**కాంగ్రెస్ శ్రేణుల కృతజ్ఞతలు**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తో పాటు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై ఆగ్రహం.

- **నిమ్మపెల్లి క్రాస్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ నాయకులు రైతులు ధర్నా...**

**కొనరావుపేట,మే.06(ప్రజాజ్యోతి)**

వరి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం కొనరావుపేట మండలం నిమ్మపెల్లి క్రాస్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ నాయకులు రైతులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య,మాజీ ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్,మాట్లాడుతూ.ఇసుక తరలింపుకు వందల లారీలు అందుబాటులోకి వస్తున్నప్పటికీ వడ్ల తరలింపుకు మాత్రం లారీలు రాకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు సమయం ఉంటుందని. రైతుల సమస్యలను పట్టించుకొనే తీరిక లేకపోవడంపై ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరిగిందని కానీ ప్రస్తుతం కొలుగోళ్ల లో జాప్యం వెనుక అంతర్యం ఏమిటో ప్రభుత్వం తెలపాలని డిమాండ్ చేశారు. వడగళ్ల వర్షాల కారణంగా ధాన్యం కుప్పలు తడిసి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే లారీలు ఏర్పాటు చేసి దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా చేపట్టాలని అన్నారు రైతులు రోడ్డుపై బైఠాయించడంతో భారీగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వెంటనే డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, అధికారులతో మాట్లాడి కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వివిధ గ్రామాలకు చెందిన రైతులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆదరణ పుస్తె మట్టల పంపిణీ

**ముస్తాబాద్, మే 6 ( ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన మోతే చిన్న వెంకటి కనకవ్వ కూతురు అనూష వివాహాన్ని పురస్కరించుకుని పుస్తె మట్టలు అందజేయడం జరిగింది. ఈ సహాయాన్ని సామాజిక సేవలో ముందుండే చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు అందించడం ఎంతో అభినందనీయమైన విషయం. ఇలాంటి సందర్భాల్లో నిరుపేద కుటుంబాలకు చేయూతనివ్వడం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తుందని, మాధవి వెంకటేశ్వరరావు సేవాభావాన్ని గ్రామస్థులు కొనియాడారు. ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి కొంత ఆర్థిక భారం తగ్గినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ , విద్యాసాగర్ రావు , అంజన్ రావు , వార్డ్ మెంబర్ బండెల పరశురాం , సురేందర్ రావు , శ్రీనివాసరావు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు కి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆమె సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.



# సింగిల్ విండో చైర్మన్.చదువు రామచంద్రారెడ్డికి .వెలుగు సిబ్బంది. ఘన సన్మానం.

**కాల్వశ్రీరాంపూర్ మే 6 (ప్రజా జ్యోతి)**


కాల్వశ్రీరాంపూర్ మండలకేంద్రంలోని సింగిల్విండో కార్యాలయంలో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డికి. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా. బుధవారం రోజున. వెలుగు. సిబ్బంది. శాలువలతో ఘనంగాసన్మానించి.అభినందించారు. ఈ కార్యక్రమంలో. సిసి శారద. ఎమ్మెస్ అధ్యక్షురాలు తూండ్ల మౌనిక .సెక్రటరీ రవళి. కోశాధికారి తూముల వరలక్ష్మి. టైపిస్టు తాజోద్దీన్. వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో పాలకవర్గానికి పదవి బాధ్యతల స్వీకరణోత్సవం.

**కాల్వ శ్రీరాంపూర్ మే 6 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .సింగిల్ విండో కార్యాలయంలో. సింగిల్విండోచైర్మన్ చదువు రామచంద్ర రెడ్డి. వైస్ చైర్మన్ కామెడీ సందెలతో పాటు .డైరెక్టర్లు కేతిపల్లి నరసింహారెడ్డి .మేదరి సదయ్య. గాజనివేన సదయ్య. కంది శ్యామల. రేవెల్లి చంద్రయ్య .మూసుకు తిరుపతి .ముసుకు శ్రీనివాస్. జంగా శ్రీనివాసరెడ్డి .ఆకుల శ్రీనివాస్. కొత్తూరు మొండయ్య. కాంచన చంద్రయ్యలు. పదవి బాధ్యతలు స్వీకరించారు. వారిని పలువురు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సీఈవో కొల్లోటి శ్రీనివాస్ .వివిధ గ్రామాల సర్పంచులు .ప్రజాప్రతినిధులు .వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విండో చైర్మన్ గా వెల్మ మల్లారెడ్డి

**చొప్పదండి, మే 6 (ప్రజా-జ్యోతి):**



చొప్పదండి సింగిల్ విండో అధ్యక్షులుగా వెల్మ మల్లారెడ్డి ,పాలకవర్గం సభ్యులు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లారెడ్డిని పాలకవర్గం సభ్యులు, నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అభివృద్ధి పథంలో పయనిస్తున్న చొప్పదండి సింగిల్ విండో ను మరింత ఉన్నతంగా నిలబెట్టడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగినేని జగన్ మోహన్ రావు.

- **ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు**

**ముత్తారం మే.06 (ప్రజా జ్యోతి)**



మండలంలోని పోతారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పు ప్రమీల రాజేశం ల కూతురు వివాహానికి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగినేని జగన్మోహన్ రావు పెళ్లి వేడుకలకు హాజరై రూ.5000 ల ఆర్థిక సహాయం అందజేశారు.ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తోటి కార్యకర్తలతో తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి సహాయం అందచేశారు. ఈ సందర్భంగా నాగినేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా చదువుకునే పిల్లలకు అండగా నిలవాలని,వారి భవిష్యత్తు కోసం మన వంతు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.బాలిక కుటుంబ సభ్యులు,పోతారం గ్రామస్తులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య, వార్డు సభ్యులు చింతల అనిల్ కుమార్,ఇట్టం రమేష్,మాజీ ఎంపిటీసీ సభ్యులు బండ సమ్మయ్య,నెత్తెట్ల భారతలక్ష్మి-కొమురయ్య,స్థానిక కాంగ్రెస్ నాయకులు చెల్మల జితేందర్, చారి,చెల్మల ఓదెలు,ఇట్టం వెంకటేష్,నెత్తెట్ల శ్రావణ్, బత్తుల మల్లేశం,ఒల్లేపు మొగిలి,ఉప్పు భూషణం,ఉప్పు మొగిలి,బత్తుల రాజేష్,తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోదీ సభకు భారీ జన సమీకరణ

- వెయ్యి కార్లు – 250 బస్సులలో తరలి వెళ్ళనున్న బిజెపి శ్రేణులు
- భారీ జన సమీకరణపై బండి సంజయ్ ఫోకస్

**కరీంనగర్ బ్యూరో, మే 6( ప్రజాజ్యోతి )**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ సభకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టి సారించారు.

**నాలుగు రోజులుగా కరీంనగర్‌లో మకాం**

గత నాలుగు రోజులుగా కరీంనగర్‌లోనే మకాం వేసిన బండి సంజయ్, ఇతర కార్యక్రమాలను పక్కన బెట్టి పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల వారీగా జన సమీకరణపై చర్చించారు.

**మండలాల వారీగా లక్ష్యాల నిర్దేశం**

ప్రతి మండలానికి ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించి, జన సమీకరణ కోసం ఇన్‌చార్జీలను నియమించారు. సర్పంచులు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, జనాన్ని పెద్ద ఎత్తున రప్పించేలా కార్యాచరణ రూపొందించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వెయ్యి కార్లు, 250 బస్సుల ద్వారా వేలాది మందిని సభకు తరలించేందుకు ప్రణాళిక రూపొందించారు. స్వచ్ఛందంగా సభకు రావాలనుకునే ప్రజలకు రవాణా, తాగునీరు, భోజన సదుపాయాలు కల్పించాలని బండి సంజయ్ సూచించారు.

**జిల్లాల వారీగా ఇన్‌చార్జీల నియామకం**

రాష్ట్ర నాయకత్వం జిల్లాల వారీగా ఇన్‌చార్జీలను నియమించగా, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జీగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జీగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వారు మండలాల వారీగా అవసరమైన వాహనాల వివరాలు సేకరించారు.

**రేపటి నుంచి సికింద్రాబాద్‌లో బండి సంజయ్ మకాం**

సభ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం బండి సంజయ్ రేపటి నుంచి సికింద్రాబాద్‌లో మకాం వేయనున్నారు. నగరంలో భారీ స్థాయిలో జన సమీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు.

**ముషీరాబాద్ నేతలతో భేటీ – ముఖ్య కార్యకర్తల సమావేశం**

గురువారం ఉదయం 11 గంటలకు ముషీరాబాద్ అసెంబ్లీ నేతలతో బర్కత్‌పురాలోని పార్టీ కార్యాలయంలో సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ హాజరుకానున్నారు. సాయంత్రం 5 గంటలకు సురభి గార్డెన్స్‌లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు.

**బైక్ ర్యాలీ, పాదయాత్రలతో ప్రచారం**

ఎల్లుండి బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి మోదీ సభకు ఆహ్వానం పలికేలా ప్రణాళిక రూపొందించారు. మహిళా మోర్చా కార్యకర్తలు తమ తమ డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆహ్వానించాలని సూచించారు.

**కరీంనగర్ అగ్రస్థానంలో నిలవాలన్న లక్ష్యం**

మోదీ సభకు జన సమీకరణలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.







## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గా జలంధర్ నియామకం...

**కోనరావుపేట,మే.06(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా ఎక్కలదేవి జలంధర్,ను నియమిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, తెలిపారు. ఈ సందర్భంగా జలంధర్, మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు .మండలంలో బిజెపి కార్యకలాపాలను మరింత విస్తరించి పార్టీని ప్రజలకు దగ్గర చేయడం తన లక్ష్యమని చెప్పారు. నా మీద నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన మండల అధ్యక్షులు బాలాజీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొలనూరు సింగిల్ విండో చైర్మన్ గా పదవి బాధ్యతలు.

- చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు...

**కోనరావుపేట, మే.06(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం కొలనూర్ సహకార సంఘం చైర్మన్ గా సంకినేని రామ్మోహన్ రావు, బాధ్యతలు చేపట్టారు. కోర్టు తీర్పును అనుసరించి చైర్మన్ తో పాటు పాలకవర్గం సభ్యులు బుధవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామ్మోహన్ రావు, మాట్లాడుతూ. రైతుల సమస్యల పరిష్కారానికి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం రైతులకు మెరుగైన సేవలు అందించడం పారదర్శకంగా వ్యవహరించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే అభివృద్ధి పథంలో పయాణిస్తున్న సహకార సంఘాన్ని మరింత ఉన్నతంగా నిలబెట్టడానికి మా వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.



## విద్యుత్ సమస్యలపై స్పందించడం మా బాధ్యత...

- సెస్ లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం...

**కొనరావుపేట,మే.06(ప్రజాజ్యోతి)**

విద్యుత్ సమస్యలపై స్పందించడం మా బాధ్యత అని కోనరావుపేట సెస్ లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ వేములవాడ సర్కిల్ పరిధిలోని కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో బుధవారం పొలం బాట ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యుత్ భద్రత వినియోగదారుల సేవలు వ్యవస్థ మెరుగుదలపై రైతులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జలగం అరవింద్ రావు, రైతులు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.




## పద్మశాలి విద్యార్థులకు ఘన సన్మానం

**చొప్పదండి, మే 6(ప్రజా జ్యోతి):**

ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన పద్మశాలి విద్యార్థులకు చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ దేవాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల అధ్యక్షులు తిరుపతి, సత్యం, ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, సబ్ కమిటీ చైర్మన్ ఎన్నం మునీందర్, దండే రాజయ్య, జాయింట్ సెక్రెటరీ రాము, ఉపాధ్యక్షులు దూస శంకర్, బొద్దుల వెంకటేశం, రమేష్, లక్ష్మీరాజ్యం, జక్కని మల్లేశం, వల్లాల మహేష్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కళ్యాణపు శ్రీనివాస్, వెంకట సాయి, యువజన సంఘం ముఖ్య సలహాదారుడు మంచికట్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో ఘనంగా రవిచంద్ర–మణిదర్శిని వివాహం

**ధర్మారం/కరీంనగర్, మే 6(ప్రజాజ్యోతి న్యూస్):**



ధర్మారం మండలానికి చెందిన మన తెలంగాణ పాత్రికేయుడు తన్నీరు రాజేందర్,పద్మ దంపతుల ప్రథమ కుమారుడు రవిచంద్ర వివాహం మణిదర్శినితో కరీంనగర్‌లోని పి.యం కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో వేడుక ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.ఈ వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి సతీమణి కొప్పుల స్నేహలత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాకాల రాజయ్య,10టీవీ రిపోర్టర్ చంద్రమౌళి తదితరులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.నూతన దంపతులు సుఖశాంతులతో దీర్ఘాయుష్మంతులుగా జీవించాలని ఆశిస్తూ అతిథులు ఆకాంక్షించారు.



## పత్తిపాక సింగిల్ విండోకు పర్సన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి

**ధర్మారం,మే6(ప్రజాజ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) కార్యాలయంలో చైర్మన్ నోముల వెంకటరెడ్డి పర్సన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు.పాలకవర్గాల గడువు ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ముందుగా ఆరు నెలల పాటు పొడిగించినప్పటికీ,ఆ గడువు పూర్తికాకముందే పాలకవర్గాలను రద్దు చేసి, చైర్మన్లను పర్సన్ ఇన్‌చార్జీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.ఈ మేరకు సింగిల్ విండో కార్యాలయంలో సీఈవో బుచ్చయ్య సమక్షంలో వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టారు.అనంతరం చైర్మన్ వెంకటరెడ్డితో పాటు డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ, తన పదవీకాలంలో రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పసునుటి శ్రీనివాస్,బద్దం రవీందర్ రెడ్డి,మేన్నేని వెంకటేశ్వర్ రావు,జంగం సతీష్,బైర రాజమల్లు, విలాసగరం పద్మ,మొగుసాల శ్యామ్ సుందర్ రెడ్డి,నిమ్మ మల్లయ్యా,కొండ సులోచన,బద్దం లింగారెడ్డి, సీఈఓ బుచ్చయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు.

**వేములవాడ,మే,6:ప్రజాజ్యోతి.**

వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లులను పరిశీలించినారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులు పం డించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మిల్లర్లు నిబంధనలు పాటించాలని లేని యెడల కఠిన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు తూకాల్లో తేడాలు వచ్చినా రైతు లను ఇబ్బంది పెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికఈ తనిఖీ కార్యక్రమంల్లో ప్రభుత్వ విప్‌తో పాటు ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు రొండి రాజు చేలుకల తిరుపతిమాజీ జడ్పీటీసీ నాగం కుమార్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ చింతపంటి రామస్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతుల సేవకు పున:రంకితమవుతా

- **రైతుల సేవకు పున:రంకితమవుతా**
- **ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించిన పిఏసి చైర్మన్, పాలకవర్గం**
- **మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని, మే 06 (ప్రజాజ్యోతి):**





ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పదవి అవకాశం ఉన్నంత వరకు రైతుల సేవకు పున:రంకితం అవుతానని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ డైరెక్టర్లతో కలిసి పర్సన్ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘ పర్సన్ ఇంచార్జి కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ మళ్లీ వచ్చిన పదవి అవకాశంతో రైతుల సేవే పరమావధిగా పని చేస్తామని స్పష్టం చేశారు. అయితే గతంలోనే సింగిల్ విండో పాలకవర్గాల గడువు 14 ఫిబ్రవరి 2025తో ముగిసి పోయిన అనంతరం 24 ఫిబ్రవరి 2025 న రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గాల గడువును 6 నెలలు పొడిగించిందని అన్నారు. మొదటిసారి ఇచ్చిన గడువు ముగియడంతో తిరిగి 03 సెప్టెంబర్ 2025న మరో 6 నెలలు గడువును పొడిగిస్తూ 2వ సారి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ గడువు ముగియకముందే అర్ధాంతరంగా పాలకవర్గాలను 19 డిసెంబర్ 2025న రద్దు చేసిందని అన్నారు. పాలకవర్గాల పొడిగింపుపై హైకోర్టులో దావా వేయగా, పాలకవర్గాలను తిరిగి యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు తాము పర్సన్ ఇన్ చార్జీలుగా బాధ్యతలు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం, సహకార శాఖ కమిషనర్, జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ మేరకు సింగిల్ విండో కార్యాలయంలో సంఘ మానిటరింగ్ అధికారి కె.అనిల్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సమక్షంలో పర్సన్ ఇన్ చార్జిగా కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకంగా ఉందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు నాయకత్వంలో సహకార సంఘ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి.....

- **సన్మానించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య.....**

**ఎల్లారెడ్డిపేట మే 6( ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నగుండారం కృష్ణారెడ్డి హైకోర్టు తీర్పించిన నేపథ్యంలో బాధ్యతలను అప్పగింత. అనంతరం టిఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డైరెక్టర్ వరుస కృష్ణ హరి మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు ఉపాధ్యక్షుడు చైర్మన్ డైరెక్టర్లకు తదితరులకు శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

- **16 లక్షల లతో రోడ్డు నిర్మాణం**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య...**

**కొనరావుపేట, మే .06(ప్రజా జ్యోతి**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో సిసి రోడ్డు పనులు మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులతో కలసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో రూ.16 లక్షలు సీసీ రోడ్డు నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వార్డు సభ్యులు బుర్ర రమేష్, ఎర్రవెల్లి విజయ్, మాసం బాబు, నిరటి వంశీ, బాధవేణి కనకసిద్ధిరాములు, వడ్లురి జనవ్వ రవి, వంగళ్ళ భూమేష్ ప్రణిత, ఉప్పుల మమత గంగయ్య, కుంటెలి జామున పర్శరాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నిరటి సంజీవ్, కాంగ్రెస్ నాయకులు కచ్చకాయల బాలరాజు, దొబ్బల దేవయ్య, పల్లి బుచ్చి రాములు, సుంకరి రెడ్డి, నిరటి సురేష్, ఎర్రవెల్లి ప్రసాద్, గ్రామ నాయకులు కచ్చకాయల మహేష్, ఎగదండీ మహిపాల్, ఉప్పుల నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా హిందూ సమ్మేళనం.

- **సమ్మేళనంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.**

**కరీంనగర్ బ్యూరో, మే 6 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ పట్టణం (చైతన్యపురి బస్తి )హిందూ సమ్మేళనం శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణ ఆవరణలో ఘనంగా జరిగింది. హిందూ సమ్మేళనానికి ప్రధాన వక్త గా హాజరైన ఆర్ఎస్ఎస్ ప్రాంత బౌద్ధిక్ ప్రముక్ జయదేవ్ జి మాట్లాడుతూ హిందూ సమాజం కులాలుగా విడిపోకుండా ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. హిందూ ఐక్యతే హిందూ సమాజానికి, ప్రజానీకానికి వెయ్యి ఏనుగుల బలమన్నారు.సనాతనధర్మాన్ని,సంస్కృతి ,సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్వధర్మం పట్ల అంకితభావం , సేవా గుణం పెంపొందించడం మే లక్ష్యంగా హిందూ సమ్మేళనాల నిర్వహణ జరుగుతుందన్నారు. వందేళ్ళ ఆర్ఎస్ఎస్ ప్రయాణం పూర్తిగా దేశ హితం, సంస్కృతి సాంప్రదాయాల, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా కొనసాగిందన్నారు. ప్రస్తుతం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ విషయాలతో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి హిందూ సమ్మేళన సమితి బాధ్యులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచే కుట్ర పన్నుతున్న బీజేపీ ప్రభుత్వం.

- గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచే కుట్ర పన్నుతున్న బీజేపీ ప్రభుత్వం.
- సామాన్య ప్రజలపై భారం మోపితే చూస్తూ ఊరుకోం.
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పీటీసీ అందె స్వామి.




**కరీంనగర్ కలెక్టరేట్, మే 6(ప్రజాజ్యోతి )**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్,పెట్రోల్ ,డీజిల్ కొరతకు కారణమవుతూ ధరలు పెంచాలనే ఆలోచనతో ఉందని, సామాన్య ప్రజలపై భారం మోపితే చూస్తూ ఊరుకోమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పిటిసి అందె స్వామి హెచ్చరించారు.పెట్రోల్ ,డీజిల్,గ్యాస్ అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగిందని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అందె స్వామి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఒకలా ఎన్నికలయ్యాక మరోలా వ్యవహరించడం బీజేపీకే సాధ్యమని,సామాన్య పేద కుటుంబాలపై భారం వేయడానికి పెట్రోల్ డీజిల్ పై ఐదు రూపాయలు,వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు చూస్తున్నాయని ఇది ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ అసమర్థత అని స్వామి అన్నారు.

రాష్ట్రంలో రైతాంగం పండించిన పంటలు కోసే సమయంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడడం వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయని, చిన్న, చిన్న వ్యాపార వర్గాలపై ప్రభావం పడుతుందని,వాణిజ్య సిలిండర్ పై ఇప్పటికే 993 రూపాయలు పెంచడంతో అది 3100 రూపాయలకు చేరిందని,గృహవసరాలకు ఉపయోగించే వంట గ్యాస్ ధరలు పెంచినట్లయితే పేద కుటుంబాలు ఎలా జీవిస్తాయని,చమరు గ్యాస్ నిల్వలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతూనే గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమని, పెట్రోల్,డీజిల్ కొరతల వల్ల బంకుల వద్ద భారీగా జనాలు బారులు తీరుతున్నారని,ప్రభుత్వం మాత్రం ఎలాంటి కొరత లేదని చెప్పడం సరైంది కాదని, బీజేపీ ప్రభుత్వం తక్షణమే ధరలు పెంచే ఆలోచన విరమించుకోవాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అందె స్వామి హెచ్చరించారు.

**కరీంనగర్ లో ఖాళీ సిలిండర్ల తో నిరసన..**

సి పి ఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెట్రోల్,డీజిల్,గ్యాస్ అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,కసిరెడ్డి మణికంఠ రెడ్డి,బామండ్ల పెల్లి యుగేందర్, బూడిద సదాశివ,నాయకులు నూనావత్ శ్రీనివాస్, పీ.సాంబయ్య, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# స్వర్ణ నంది పురస్కారాన్ని పొందిన పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్ ,కు సుద్దాల గ్రామంలో ఘన సత్కారం...

**కొనరావుపేట, మే.06(ప్రజా జ్యోతి)**



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్, గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ ప్రకృతి పచ్చదనం కోసం నిరంతరం చెట్టు కింద రాళ్ల విత్తనాలను సేకరిస్తూ మొక్కలు నాటుతూ విత్తనాలను సీడ్ బాల్స్ గా తయారుచేసి డ్రోన్ సహాయంతో అడవుల్లో వెదజల్లాడు, తన ప్రతిభను కృషిని గుర్తించి, 25 సంవత్సరాలుగా 22 రాష్ట్ర స్థాయి అవార్డులు, 13 జాతీయ స్థాయి అవార్డులు, గౌరవ డాక్టరేట్ ను సైతం పొందాడు,

ఈ 2026 సంవత్సరంలో భాష సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వ సౌజన్యంతో , మొగిలి & ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్ వారీ ద్వార 2026 స్వర్ణ నంది పురస్కారాన్ని ఈ ఆదివారం హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో సినీ నటుడు డాక్టర్ బాబు మోహన్, చేతుల మీదుగా డాక్టర్ ప్రకృతి ప్రకాష్ కు బహుకరించారు.

స్వర్ణానంది పురస్కారాన్ని పొందిన సుద్దాల గ్రామవాసి అయిన ప్రకృతి ప్రకాష్ ను సుద్దాల గ్రామ ప్రజలు ఘనంగా శాలువాతో సత్కరించారు.

కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మాట్లాడుతూ..25 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రకృతి ప్రకాష్ త్యాగం చాలా గొప్పదని, ప్రకృతి పచ్చదనం కోసం శ్రమించడం భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇవ్వడమే అన్నారు, రాష్ట్రస్థాయి అవార్డులతో పాటు జాతీయస్థాయి అవార్డును గౌరవ డాక్టరేట్ ను పొందడం తాజాగా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో , స్వర్ణ నంది పురస్కారాన్ని పొందడం, రాజన్న సిరిసిల్ల జిల్లాకే కాదు సుద్దాల గ్రామ ముద్దుబిడ్డగా మా గ్రామానికి ఎంతో గౌరవం అని ప్రకృతి ప్రకాష్, ను గ్రామస్తుల సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందించారు.,

**సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, మాట్లాడుతూ**

ప్రకృతి పరిరక్షణ పచ్చదనం కోసం నిరంతరం కృషికి మరియు సామాజిక సేవకు ఫలితంగా దక్కిన ఈ విలువైన స్వర్ణ నంది పురస్కారాన్ని పొందడం ప్రకాష్, కే కాదు సుద్దాల గ్రామానికి అరుదైన గౌరవం లభించిందనీ అన్నారు, ప్రకృతిని ప్రేమించడం అంటే దైవ సంకల్పంతో కూడినదని ప్రకృతిని ప్రేమించేవాడు ప్రకృతి దీవెనలతో పచ్చగా ఆరోగ్యంతో జీవిస్తాడని, కోట్ల మందిలో ఆ భగవంతుడు కొందరిని ప్రకృతి రక్షణ కోసం ఏర్పరచుకుంటాడని వారిలో ఒకరూ ప్రకృతి ప్రకాష్, అని ప్రత్యేకంగా అభినందించారూ, ప్రకృతి పరివరణ పరిరక్షణ కోసం కృషి చేసే వారిని ప్రోత్సాహంతో ఇంకా ముందుకు నడిపించాలని అన్నారు, ప్రకృతి ప్రకాష్ పర్యావరణం పరిరక్షణ కోసం చేస్తున్న కృషికి మేము సైతం తోడుగా ఉంటామని ఈ స్వర్ణ నంది పురస్కారం మరింత ప్రకృతి ప్రకాష్ కు బాధ్యతను తెచ్చిపెట్టిందని గ్రామస్తుల సమక్షంలో ప్రకృతి ప్రకాష్ ను ప్రత్యేకంగా శాలువతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజ్ , బుర్ర రమేష్.ఎర్రవెల్లి విజయ్,కనకసిద్ధిరములు ,నిరటి సంజీవ్, సురేష్,బుచ్చి రాములు,సుంకరి రెడ్డి ,రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్ గా వేణు నియామకం...

**కోనరావుపేట,మే.06(ప్రజాజ్యోతి)**




కొనరావుపేట బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా లంబ వేణు ను నియా మించారు. ఈ సందర్భంగా వేణు, మాట్లాడుతూ. బిజెపి పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు .మండలంలో బిజెపి కార్యకలాపాలను మరింత విస్తరించి పార్టీని ప్రజలకు దగ్గర చేయడం తన లక్ష్యమని చెప్పారు. నా మీద నమ్మకంతో సోషల్ మీడియా మండల కన్వీనర్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ బాబు, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షులు బాలాజీ,కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్‌లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

**కరీంనగర్ కలెక్టరేట్, మే 6( ప్రజాజ్యోతి )**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ ప్రారంభమైంది. ఈ సర్వేను జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందజేసి, సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించి ప్రజల ఉపాధి స్థితిగతులను అంచనా వేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలను ఎంపిక చేసి ప్రజల ఉపాధి పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నారు. మొదట సాధారణ సమాచారాన్ని సేకరించి, అనంతరం ఎంపిక చేసిన కుటుంబాలపై మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సర్వే నిర్వహించి వివరాలను నమోదు చేయనున్నారు.సర్వేలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, విద్యార్హతలు, చదువు మానేసిన పరిస్థితులు, ఉన్నత విద్య, వృత్తి విద్య కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి వంటి అంశాలపై సమాచారం సేకరిస్తున్నారు. రోజువారీ కూలీలకు సంబంధించిన పని గంటలు, వేతనం వివరాలతో పాటు మహిళల స్వయం ఉపాధి ఆదాయాన్ని కూడా నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. సర్వే వివరాలను మొబైల్ ట్యాబ్‌ల ద్వారా నేరుగా నమోదు చేసి డేటాను సేకరిస్తున్నారు. ఇది పారదర్శకతకు తోడ్పడటంతో పాటు ఖచ్చితమైన సమాచారం సేకరణకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంట శ్రీనివాస్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ నాగారపు హరికృష్ణ, మెప్మా సిబ్బంది ఆర్పీలు రమ్య, కల్పన, మున్సిపల్ సిబ్బంది తంగళ్లపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





# సొంతింటి కలను నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం – వొడతల ప్రణవ్

**వీణవంక, మే 6 (ప్రజాజ్యోతి )**

ప్రతి వ్యక్తి జీవితంలో సొంతింటి కల అనేది అత్యంత ముఖ్యమైనదని, ఆ కలను సాకారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ పేర్కొన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్, నర్సింగపూర్ గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పదేళ్లుగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నెరవేర్చడానికి కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గానికి ఇప్పటికే 3500 ఇళ్లు మంజూరు చేయడం ద్వారా పేదల ఆశలు నెరవేరుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రణవ్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇప్పటికే మొదటి విడతలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లతో పాటు, ఈ నెలాఖరుకు మరిన్ని ఇళ్లు లబ్ధిదారులకు అందజేస్తామని ప్రణవ్ హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఎస్ పి ఎల్ సెమీఫైనల్ ప్రారంభం

**సుల్తానాబాద్, మే 6: (ప్రజా జ్యోతి)**


సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీ.శే. అల్లాడి అరవింద్ రావు స్మారకార్థం నిర్వహిస్తున్న సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ ఎస్ పి ఎల్ క్రికెట్ పోటీలు తుది దశకు చేరుకున్నాయి. బుధవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ను బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ అమీరిశెట్టి రాకేష్, అంతటి లక్ష్మణ్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ అరుణ బాపురావు, దున్నపోతుల మధు, నిర్వాహకులు దేశెట్టి సందీప్, క్రాంతి, సీనియర్ క్రీడాకారులు సంజీవ్, అజ్జూ తదితరులు పాల్గొన్నారు. రాహిల్ కింగ్స్, అమ్ములు గ్యాంగ్స్ ఆఫ్ గ్రౌండ్ జట్ల మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని తెలిపారు. క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న గర్రెపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, నిర్వాహకులను అభినందించిన ఆయన, ఇలాంటి పోటీలు మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని సూచించారు.



# ప్రధాని సభకు తిమ్మాపూర్ నుండి భారీఎత్తున సభకు రావాలి

- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రప్రసాద్**

**తిమ్మాపూర్ మే 6 (ప్రజాజ్యోతి )**



మూడోసారి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్ వస్తున్నారని,ఈ నేపథ్యంలో లక్షలాది మందితో మే పదిన హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మే పదిన జరిగే మోదీ సభ కోసంకార్యకర్తలకు దేశానిర్దేశంచేయడానికిజన సమీకరణ కోసం సన్నాక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలనే జిల్లా పార్టీ లనే ఆలోచనతో ఉన్నదని, ఆ దిశలో నే తిమ్మాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని కోరారు.ప్రధాని మోడీ సభ సక్సెస్ తో తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని, రాష్ట్రవ్యాప్తంగా బిజెపి గాలి వీచే అవకాశం ఉందన్నారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తేదీన హైదరాబాదులో జరిగే ప్రధాని మోడీ సభకు తిమ్మాపూర్ మండల బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లడానికి సిద్ధం కావాలన్నారు. అలాగే మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి మండల బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ , మావురపు సంపత్ ఓ బి సి మోర్చా ఈసీ మెంబర్ ఎర్రోజు లక్ష్మణ్, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ మండల జనరల్ సెక్రెటరీ గొట్టి ముక్కుల తిరుపతిరెడ్డి, రామ్ హనుమాన్ నగర్ ఉప సర్పంచ్ అందే శేఖర్, కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తమ్మన వేణి రాజు ,శక్తి కేంద్రం ఇంచార్జ్ సంతోష్ ,సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు బూరుగు శ్రీనివాస్ రెడ్డి , బూత్ అధ్యక్షులు జాడి రాజు మాడిశెట్టి నరేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామర వెంకటేష్, గొల్లపల్లి మల్లేశం, వేల్పుల నరేష్, కర్లే వినయ్, కన్నం సాయి కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు

**మంథని, మే 06 (ప్రజాజ్యోతి):**



ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా కల్పించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర గన్నీ బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతు సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు .ఈ పర్యటనలో మంత్రి వెంట మంథని ఆర్డిఓ సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూసిగా కరీంనగర్ సహకార సంఘం నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

**గంభీరావుపేట, మే 6:( ప్రజా జ్యోతి)**



భారత దేశానికే దిక్సూచిగా కరీంనగర్ జిల్లా సహకార సంఘ వ్యవస్థ సభ్యులకు మెరుగైన బహుముఖ సేవలు అందిస్తూ ఇప్పటికి ఎన్నో అవార్డులు దక్కించుకున్నదని, అదే విదంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సభ్యులకు సేవలు మెరుగు పరుచుతూ సంఘాలు బలోపేతం అయ్యే దిశగా ప్రణాళికలు రూపొందించాలని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘుకార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ,నడవాలంటే సభ్యులే పట్టుకొమ్మల వలె కీలకమని కొండూరు గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా సంఘ పరిదిలో మినరల్ వాటర్ 45 ఆర్వో ప్లాంట్లు, 40 పెట్రోల్, డీజిల్ బంకులతో పాటు 6 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసి సభ్యులకు బహుముఖ సేవలు అందిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘ పరిధిలోని సంఘాలు, బ్యాంకులలో కొత్తగా 9 వేల మందికి శాశ్వత ఉద్యోగాలు ఇచ్చామని, అంతే కాకుండా 900 మంది రోజు వారి ఉద్యోగులను కూడ నియమించమన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా గంభీరావుపేట సంఘం ద్వార గోరంటాలలో 2000 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ కేంద్రంతో పాటు మోడల్ రైస్ మిల్ నిర్మాణం చేసుకుని ధాన్యం మిల్లింగ్ చేస్తున్నామన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు, విత్తనాలు ఎరువుల విక్రయం, తదితర పూర్తి వ్యవసాయ కార్యకలాపాలను సహకార సంఘాలకు అప్పగించినట్లయితే వ్యవస్థ అభివృద్ధి చెందడంతో పాటు సేవలు మెరుగుపడుతాయని కొండూరు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఐదు ఏళ్లకు ఒక సారి సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించినట్లయితే కొత్త నాయకత్వం ముందుకు రావడంతో వారి కొత్త ఆలోచనలతో సేవలు వృద్ధి చెందుతాయని ఈ సంధర్భంగా రవీందర్రావు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గంభీరావుపేట సింగిల్ విండో చైర్మన్గా రవీందర్రావు తిరిగి భాధ్యతలు స్వీకరించిన సంధర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, నేతలు సన్మాణించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ, అంజయ్య, వైస్ చైర్మన్ రామాంజగౌడ్, సీఈఓ రాజిరెడ్డి, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, నాయకులు వెంకటస్వామిగౌడ్, మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్, రాజు, లక్ష్మణ్, దయాకర్రావు, సింగిల్ విండో డైరెక్టర్లు, పాల్గొన్నారు.



## ఉచిత కరాటే, కుంగ్ ఫూ శిక్షణ ప్రారంభం

**ఎండపల్లి, మే 6,ప్రజా జ్యోతి**

మండలంలోని కొత్తపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత నిధులతో గ్రామంలోని 8 సంవత్సరాలు పై బడిన పిల్లలకు ఉచిత కరాటే కుంగ్ ఫూ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం రోజున ప్రారంభించారు,ఈ సందర్భంగా జె ఎం ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , గ్రామ సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,వేసవి సెలవుల నేపథ్యంలో ఆరోగ్యం, ఆత్మరక్షణ, శారీరక దారుఢ్యం, ఆత్మ విశ్వాసం, మానసిక ఉల్లాసం కోసం కరాటే నేర్చుకోవడం అవసరమని రాజ మల్లయ్య మాస్టర్ ల పర్యవేక్షణలో కరాటే కుంగ్ ఫు శిక్షణ కార్యక్రమం ,రాబోయే జూన్ 15 నాటికి కొనసాగుతుందని,తెలిపారు,కాగా అతికొద్ది కాలంలోనే చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అన్ని వర్గాలకు , ఏది అవసరమో తెలుసుకొని అడిగిందే తడవుగా, అన్నీ చేస్తున్న గ్రామ సర్పంచ్ పై పలువురు అభిమానులు గ్రామస్తుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి,

## కటింగ్ లేకుండా ధాన్యం కొనాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**కొడిమ్యాల,మే 06,(ప్రజాజ్యోతి):**

కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. బుధవారం మండలం నాచుపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. క్వింటాల్‌కు 7-8 కిలోల కటింగ్ జరుగుతోందని, దీని వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. జీపీఎస్, ఆన్లైన్ విధానాలను రద్దు చేసి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని కోరారు.గతంలో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశామని గుర్తు చేశారు.ప్రభుత్వం రైతుల పక్షాన నిలవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి వెంకటేష్,నాయకులు సురుగు శ్రీనివాస్, కొత్తూరి స్వామి,ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో దొంగతనం కేసులో ముగ్గురు అరెస్టు రిమాండ్...

- ఎస్సై రాహుల్ రెడ్డి....

**ఎల్లారెడ్డిపేట మే 6 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట శ్రీ సాయి ట్రేడర్స్ దగ్గర గల కాలి స్థలంలో దుబ్బా శ్రీనివాస్ తన రెండు ట్రాలీ ఆటోలను పార్కింగ్ చేసి ఉండగా మంద ప్రశాంత్ గ్రామం ఎల్లారెడ్డిపేట, శివరాత్రి మహేందర్ ఎల్లారెడ్డిపేట, మానక బాలకృష్ణ, ఎల్లారెడ్డిపేటకు చెందిన వ్యక్తులను ఆటో ట్రాలీ అతని యొక్క ఆటో అద్దం పగలగొట్టి ఆటోలు దొంగతనంగా ఎత్తుగా పోవడానికి ప్రయత్నించి అక్కడున్న వారిని చూసి పారిపోయారని దరఖాస్తులో పేర్కొనగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందులో మంద ప్రశాంత్ ఐదు కేసులు నిందితుడిగా ఉండి జైలుకు కూడా వెళ్లి వచ్చాడని ఈ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

# నల్ల మట్టి టిప్పర్ల బీభత్సం..
# ప్రజల ప్రాణాలకు ముప్పు

- **అధికారుల మౌనం ఎందుకు?**

**కొడిమ్యాల,మే 06,(ప్రజాజ్యోతి):**

మండలంలో నల్ల మట్టి రవాణా చేస్తున్న టిప్పర్లు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోకుండా, ఓవర్‌లోడ్‌తో మితిమీరిన వేగంతో సంచరిస్తున్న ఈ వాహనాలు రహదారులపై ప్రమాదకర పరిస్థితులను సృష్టిస్తున్నాయి. గ్రామాల మధ్య రహదారులు తీవ్రంగా దెబ్బతింటుండటంతో పాటు, పాదచారులు మరియు వాహనదారులు ప్రాణభయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా నిర్లక్ష్యంగా నడుస్తున్న టిప్పర్లను తక్షణమే కట్టడి చేయాలని వారు కోరుతున్నారు. “ప్రమాదం జరిగేలోపు అధికారులు స్పందించి, పరిమితి మించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాణాలను రక్షించాలి” అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం వల్లే సమస్య మరింత తీవ్రమవుతోందని వారు ఆరోపిస్తున్నారు. స్థానికులు వాహనాలపై కఠిన తనిఖీలు నిర్వహించి, ఓవర్‌లోడ్ టిప్పర్లను వెంటనే నిలిపివేయాలని, గ్రామీణ రహదారులపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## సొంతింటి కల..నేరవేరిన వేళ

**కొడిమ్యాల,మే 06,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పాలనలో పేదల సొంతింటి కల సాకారమవుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన తాండ్రాల మధులత అంజి ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించి, ఇళ్లు లేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు దశల వారీగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. నాచుపల్లి గ్రామంలో 50 ఇళ్లు మంజూరయ్యాయని, అందులో దాదాపు 40 ఇళ్లు పూర్తికి చేరుకున్నాయని పేర్కొన్నారు.



కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, నాయకులు జలంధర్, చింటూ, అజయ్ రెడ్డి, రమణ రెడ్డి, గౌతమ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సహకారంతో రైతుకు నూతన దిశ

**కొడిమ్యాల,మే 06,(ప్రజాజ్యోతి):**

99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని చొప్పదండి నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. జిల్లా సహకార శాఖ, మండల సహకార సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సహకార సంఘాల ద్వారా అందుతున్న సేవలు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామీణ వ్యవసాయ రంగ బలోపేతంలో సహకార సంస్థల పాత్రను వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఎంఏఓ జ్యోతి, ఉద్యానవన అధికారి శ్యామ్ ప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం ,మాజీ ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు, బ్యాంకు అధికారులు, ఏఈఓలు, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో రైతులకు అండగా ప్రణవ్ బాబు

**జమ్మికుంట మే 6(ప్రజా-జ్యోతి):**



వావిలాల నుంచి వంతడుపుల వెళ్లే రహదారిలో జరిగిన ప్రమాదంలో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఘటన విషయం తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, రైతులకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు భావోద్వేగానికి లోనవగా, ప్రణవ్ వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.“రైతు ప్రభుత్వం రైతుల పక్షానే ఉంటుంది. ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటాం” అని హామీ ఇచ్చారు.నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## జమ్మికుంట మైనార్టీ గర్ల్స్ జూనియర్ కళాశాల టాపర్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట, మే 6 (ప్రజాజ్యోతి):**



జమ్మికుంట మైనార్టీ గర్ల్స్ జూనియర్ కళాశాల (G1)కు చెందిన విద్యార్థిని సుష్మ స్వరాజ్ విద్యలో ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచిన సందర్భంగా హుజూరాబాద్ ఏసీపీ మాధవి ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె సాధించిన ఉత్తమ ఫలితాలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జమ్మికుంట మండలంలోని వివిధ పాఠశాలల టాపర్ విద్యార్థులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించి, వారికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల కృషిని ప్రోత్సహించే భాగంగా ప్రత్యేక భోజన విందును ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమం జమ్మికుంట విద్యా వర్గాల్లో ఆనందాన్ని నింపగా, ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా నిలిచింది. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సుష్మ స్వరాజ్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా...



- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం
- టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు
- మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు – 4 వేల ఉద్యోగ అవకాశాలు
- పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు
- డీఈఈటీ ద్వారా యువతకు ఉద్యోగ అనుసంధానం – నమోదు కావాలని సూచన
- పెద్దపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి మే-06 ప్రజా జ్యోతి;**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్లు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెద్దపల్లిలో టాస్క్ (TASK) రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా, 261 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు.

నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి, ఎమ్మెల్యేల పట్ల గౌరవం ఉన్నప్పటికీ యువతకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఏ మ్యాథ్స్, ఎంఏ ఫిజిక్స్ వంటి విద్యార్హతలు ఉన్నా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు సాధ్యం కాదని యువత గుర్తుంచుకోవాలని సూచించారు.

ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ముందుకు వచ్చాయని, అయితే 1500 మంది మాత్రమే షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. గోల్డ్ మెడలిస్ట్‌లు అయినా సరే సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ లేకపోతే పరిశ్రమలకు పనికిరావని పేర్కొన్నారు. యువతకు తగిన నైపుణ్యాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెంచేందుకు భారీ పెట్టుబడులను తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించడం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (DEET) దేశంలోనే ప్రత్యేకమైన వేదికగా ఉందని, ఇందులో నమోదు చేసుకుంటే అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేదికలో నమోదు కావాలని సూచించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. యువత నూతన సాంకేతికతలను ఆచరించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ, యువత సంక్షేమం కోసం ప్రతి నిమిషం పనిచేసే ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు.

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన తర్వాత నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఒక లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు.

ప్రస్తుతం సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్య, పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ నైపుణ్యాల మధ్య సరిపోలిక సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, టాస్క్ (TASK) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నామని, ప్రతి విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న టాస్క్, ఏటీసీ వంటి వనరులను సద్వినియోగం చేసుకుని మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలను సాధించాలన్నారు.

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం పెద్దపల్లిలో టాస్క్ (TASK) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది యువత ప్రస్తుతం ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీల్లో అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందారని చెప్పారు. అలాగే పెద్దపల్లిలో వీహబ్ (VHub) ను కూడా ఏర్పాటు చేసి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాను పరిశ్రమల శాఖ, టాస్క్ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.

77 కంపెనీల వరకు మెగా జాబ్ మేళాలో రిజిస్టర్ కావడం జరిగిందని, ఐటీ, బిపిఓ, మార్కెటింగ్, ఉత్పత్తి రంగం వంటి వివిధ రంగాలలోని కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

నేడు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 1200 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ కావడం జరిగిందని, 647 మల్టీ యువతకు అపాయింట్మెంట్ ఆర్డర్లు సిద్ధం చేశామని అన్నారు.

అగ్ని వీర్, పోలీస్ ఉద్యోగుల ఎంపికలో ఆసక్తిగల నిరుద్యోగ యువతకు పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేకంగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించడంలో సహకరించిన డీఈఈటి, టాస్క్, ఐటీ శాఖ అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

యువత సంక్షేమంతోనే "తెలంగాణ రైజింగ్" సాధ్యమవుతుందని, యువతకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని, బీఆర్ఎస్ కూడా అనేక హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రామగుండం ప్రాంతంలో సుమారు 30 వేల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అక్కడ కూడా మెగా జాబ్ మేళాను నిర్వహించాలని మంత్రి గారిని కోరారు. సింగరేణి, ఎన్‌టీపీసీ వంటి సంస్థలు, ప్రభుత్వం కలిసి రామగుండంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఎర్రం మహేష్.

**వేములవాడ, మే.6,ప్రజాజ్యోతి.**

వేములవాడ అర్బన్మండలం అనుపురం గ్రామంలో బుధవారం రోజున ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు సుదర్శన చార్యులు దగ్గరుండి హోమము పుణ్యా వచనము విగ్రహ పూజ గణపతి పూజ అమ్మవారి పూజ శివ అభిషేకము కార్యక్రమాలు జరిపించినారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మిడ్ మానేరులో నిర్మాణంలో పోయినటువంటి మా గ్రామం నూతనంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో అనుపురం గ్రామము ను నిర్మించుకున్నాం మాకు శివాలయం నిర్మాణం కొరకు దాతలు సహకారంతో గ్రామంలో పనులు మొదలుపెట్టినం అందరు సహకారం వల్ల మా కల నెరవేరినది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్ మాట్లాడుతూ గత పోయిన సంవత్సరం 19 మార్చ్ 2025 రోజున ఆలయ పనులు ప్రారంభించి ఆలయమును నిర్మాణం చేసుకొని ఈ రోజున ధ్వజ్య స్తంభ ప్రతిష్ట ఆలయ స్థానాచార్యులు సుదర్శన శర్మ తో చేయించినాము ఈరోజు గణపతి హోమము అమ్మవారి అర్చన శివాభిషేకములు పూజలు చేసి అన్నప్రసాదాలు వితరణ చేశాము మా గ్రామ ప్రజలు అందరి సహకారంతోనే దాతల సహకారంతోనే ఆలయ నిర్మాణం జరిగినది ఇంకా మిగిలిన పనులు అందరు సహకారంతో పూర్తి చేస్తామని అందరూ సహకరించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర ఆగయ్య భక్తులు గ్రామ ప్రజలు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు చుట్టుపక్క గ్రామ ప్రజలు వచ్చి దర్శనం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం





# పోతుగల్ సహకార సంఘంలో పాత పాలకవర్గం బాధ్యతల స్వీకారం

**ముస్తాబాద్, మే 6 ( ప్రజా జ్యోతి ):**

హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ సహకార సంఘంలో పాత పాలకవర్గం తిరిగి బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ తన్నీరు బాపురావు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కట్ట బాపురావు, గంభీరావుపేట బాలమల్లు, అయినేని వెంకటరెడ్డి, అవునూరు సతీష్ చందర్, గన్నే నర్సింలు, అలాగే సీఈవో జంగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తన్నీరు బాపురావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని, రైతులకు మెరుగైన సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం సీఈవో జంగ కృష్ణ మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించారు. బంధనకల్, గన్నవారిపల్లె, సేవలాల్ తండా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సుమారు 11 వేల క్వింటాళ్ల ధాన్యం సేకరణ జరిగిందని తెలిపారు. పాలకవర్గ సభ్యులు కూడా మాట్లాడుతూ సభ్యుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# తెల్లవారుజామునే పట్టణ పారిశుధ్యం పై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పెషల్ ఫోకస్

**వేములవాడ,మే,6:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం లో వేకువ జామున వేములవాడ 4గంటల కు మునిసిపల్ చైర్మన్ పుల్కాం రాజు అధికారులతో కలిసి ప్రధా న వీధుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించినారు రాజన్న క్షేత్రంలో పరిశుభ్రతే లక్ష్యం గా క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేసినారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలోపట్టణప్రగతివేములవాడను ఆదర్శ పట్టణం గా తీర్చి దిద్దేందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పారిశుధ్య నిర్వ హ ణపై ప్రత్యేక దృష్టి సారించారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారు లతో కలిసి పట్టణం లోని ప్రధాన వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలిం చారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు సందర్శించే రాజన్న పుణ్యక్షేత్రంలోపరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పారిశుధ్య పనుల్లో సిబ్బంది కానీ, అధికారులు కానీ అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. సానిటేషన్ సిబ్బంది కేటాయింపులు, పనుల ప్రగతిని ఆరా తీస్తూ, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పుల్కం రాజు పేర్కొన్నారు. భక్తులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేస్తూ, పారిశుధ్య కార్మికులను మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.



# 99 రోజుల ప్రజా పాలనతో పెండింగ్ సమస్యల పరిష్కారం

- జూన్ 2 నాటికి గృహ జ్యోతి, రేషన్ కార్డులు, ఇతర పథకాల లబ్ధి అందరికీ అందాలి కలెక్టర్‌కు మంత్రి ఆదేశం
- గార్మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన
- మంథనిలో ప్రజా పాలనలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని, మే 06 (ప్రజాజ్యోతి):**

99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంతో పెండింగ్ సమస్యల పరిష్కారం అవుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి ఆర్ఆర్ గార్డెన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు 5 నెలలు పూర్తైన సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించి ప్రభుత్వ పథకాల అమలును మరింత మెరుగుపరచడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ 99 రోజుల కార్యక్రమంలో మహిళా సంక్షేమం, విద్యుత్, పౌర సరఫరాలు వంటి అన్ని శాఖలు ప్రజల వద్దకు వెళ్లి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తాయని తెలిపారు. మంథని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 26 వేల పేద కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్నాయని, ఎవరైనా మిగిలి ఉంటే 99 రోజులలోనే వారికి జీరో బిల్లులు వచ్చేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పేద కుటుంబానికి రేషన్ ద్వారా 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని తెలిపారు. ఆడవి సోమనపల్లిలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నామని, మన ఊరుమన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో 18 వేల మంది రైతులు ఎకరాకు రూ.6 వేల రైతు భరోసా పొందుతున్నారని, గత ప్రభుత్వ ఆర్థిక లోపాలను సరిదిద్దుతూ సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తున్నామని, దీనివల్ల మహిళల ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. మంథనిలో టాస్క్ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మహిళల కోసం కుట్టు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారి ఆదాయాన్ని పెంచేందుకు గంగాపురిలో రూ.7.30 కోట్లతో గార్మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత 400 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, 4 నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ రహిత పేదలకు ఇళ్లు అందిస్తున్నామని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు కల్పిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, గృహ జ్యోతి, రూ. 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలలో మిగిలిన అర్హులందరికీ జూన్ 2 లోపు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధిని గత రెండు సంవత్సరాల్లో గణనీయంగా సాధిస్తున్నామని తెలిపారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ సరిగా జరగలేదని, ప్రస్తుతం ప్రజా పాలనలో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ స్థాయి వరకు అందిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని, మంథని వంటి ప్రాంతాలకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించి వాటి అమలును మెరుగుపరుస్తోందని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, విద్యుత్ బోర్డు సభ్యులు కాచే శశి భూషన్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పిఎసిఎస్ ఛైర్మన్‌గా శ్రీగిరి శ్రీనివాస్ బాధ్యతల స్వీకారం

**సుల్తానాబాద్, మే 6: (ప్రజా జ్యోతి)**



సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ నూతన ఛైర్మన్‌గా శ్రీగిరి శ్రీనివాస్ బుధవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. సంఘ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు కూడా తమ తమ పదవులకు అధికారికంగా ఛార్జ్ తీసుకున్నారు. ముందుగా సంఘ కార్యాలయానికి చేరుకున్న శ్రీనివాస్ సభ్యులు, రైతులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం అధికారిక పత్రాలపై సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ సంఘం ద్వారా రైతులకు అందించే సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పంట రుణాలు సకాలంలో అందేలా చూడటం, ఎరువులు-విత్తనాల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం, పారదర్శకంగా వ్యవహరించడం తమ ప్రాధాన్యతలుగా పేర్కొన్నారు. సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, రైతులకు ఆర్థికంగా బలపడేలా పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. పాలకవర్గ సభ్యులు కూడా ఐక్యంగా పనిచేసి సంఘ ప్రగతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సీఈవో బూరుగు సంతోష్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, సహకార సంఘ సిబ్బంది, పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# మోడీ సభకు భారీ జన సమీకరణ.

**కొనరావుపేట, మే.06(ప్రజా జ్యోతి)**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ కోసం కోనరావుపేట మండల కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు లింగంపల్లి శంకర్, సీనియర్ నాయకులు రాజ్ రెడ్డి హాజరై జన సమీకరణ గురించి మన నాయకులతో కార్యకర్తలతో చర్చించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. కొనరావుపేట మండలం నుండి పెద్ద మొత్తంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మోడీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఎక్కల్దేవి జలంధర్,మండల ఉపాధ్యక్షులు చీకటి మధు,మండల కార్యదర్శి వేల్పుల తిరుపతి,బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు,సీనియర్ నాయకులు జింక వెంకటి, మోత్కు మోహన్, చల్ల జితేందర్ రెడ్డి,దుర్గం తిరుపతి, కదర్ల వికాస్, సురభి సురేష్,పిల్లి వెంకటేష్,శంకర్, నర్సయ్య, సురేష్,ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

